

గ్రామంలో దోమల నిర్మూలనకు చర్యలు

ప్రజాశక్తి- మామిడికుదురు

గత వారం రోజుల నుంచి కురిసిన భారీ వర్షాలతో నివాసాల చెంత పలుచోట్ల మురుగనీరు నిలిచి ఉంది. వర్షాల కారణంగా దోమలు వ్యాప్తి చెందకుండా వాటి నిర్మూన చర్యల్లో భాగంగా మామిడి కుదురులో సర్పంచ్ గౌస్ మొహిద్దిన్ ఆధ్వర్యంలో శుక్రవారం శానిటేషన్ పనులు చేపట్టారు. పలుచోట్ల ఉన్న మురుగనీరు మళ్లించి, బ్లీచింగ్ చల్లించి పరిసరాల పరిశుభ్రత పై ప్రజలకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అప్పన సూర్యకుమారి, పంచాయతీ కార్యదర్శి పిఎస్‌వి.ప్రసాద్, ఎఎన్ఎం మరియు ఆశా వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.



శానిటేషన్ పనులు పర్యవేక్షిస్తున్న సర్పంచ్

వరద తగ్గుముఖం

ముంపులోనే లంక గ్రామాలు

ప్రజాశక్తి-యంత్రాంగం

గోదావరిలో వరద శుక్రవారం తగ్గుముఖం పట్టింది. అయినా లంక గ్రామాల్లో ఇంకా ముంపులో ఉన్నాయి. పలుచోట్ల వరద నీటి ప్రవాహం తగ్గడంతో రాకపోకలు ప్రారంభమయ్యాయి.

అమలాపురం: వరద ప్రవాహ ఉధృతి తగ్గటంతో లంక గ్రామాలు వరద ముంపు నుండి బయటపడుతోంది. ముమ్మిడివరం మండలంలో వివేకానంద వారధి గురజాపలంక సిమెంట్ రోడ్డు వరద నీటి నుండి కొంతవరకు బయటపడింది. గురజాపులంక తుపాను షెల్టర్ వద్ద ఇంకా రోడ్డుపై నుండి వరద నీరు ప్రవహిస్తుంది. ఇంకా లోతట్టు ప్రాంతాల్లోనే ఇంటర్నల్ రోడ్లు వరద నీటి ముంపు లోనే ఉన్నాయి. వరద ముంపు బాధితులకు ఆర్డబ్ల్యూఎస్ శాఖ ఆధ్వర్యంలో మంచినీటి సరఫరా చేస్తున్నారు. వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వైద్య శిబిరం కొనసాగుతున్నాయి. వరద బాధితులకు సహాయ సహకారాలు అందించేందుకు వచ్చిన డిఆర్ఎఫ్ 36 మంది బృందం స్థానికంగానే ఉండి సేవలందిస్తున్నారు. **కపిలేశ్వరపురం**: నదీ పరివాహక ప్రాంతాల ప్రజలను గడగడలాడించిన వరద గోదావరి శుక్రవారం శాంతించింది. దీంతో లంక గ్రామాలైన కేదార్లంక, వీధి వారిలంక, నారాయణలంక, పల్లపులంక, అద్దంకివారిలంక, గ్రామాల ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. లంక గ్రామాల్లోని ఉద్యాన పంటలు, కూరగాయలు, తదితర పంటలు, ముంపునీటి నుంచి తేరుకుంటున్నాయి. రోడ్లపై నుంచి వెళ్లిన వరద నీరు తగ్గుముఖం పట్టడంతో ప్రజలు ప్రయాణాలుసాగిస్తున్నారు. వరదల కారణంగా నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం పూర్తిస్థాయిలో ఆదుకోవాలని కోరుతున్నారు. **మామిడికుదురు**: గోదావరి వరద తగ్గుముఖం పట్టడంతో మండల పరిధిలో లంక గ్రామాల ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. శుక్రవారం నుంచి వరద తగ్గు ముఖం పట్టినప్పటికీ ఇంకా రహదారులు వరద ముంపు లోనే ఉన్నాయి పెదపట్నం లంక, అప్పనపల్లి, బి.దొడ్డవరం గ్రామాలకు వెళ్లే ప్రధాన ఆర్అండ్‌బి రహదారిలో అప్పనపల్లి కాజేవ్ పైనాలుగు అడుగులు మేర వరదనీరు ఉండటం తో రాకపోకలకు పునరుద్ధరణకు నోచుకోలేదు. మామిడికుదురుశివారు కొర్లకుంట నుంచి అప్పనపల్లి వెళ్లే ప్రధాన రహదారిపై ఇంకా వరద నీరు పొంగి ప్రవహిస్తోంది. మూడు లంక గ్రామాల ప్రజలు నిత్యావసర సరుకులకై మండల కేంద్రమైన మామిడికుదురు చేరెందుకు వరద నీటిలో ద్విచక్ర వాహనాలపైఅవస్థలు పడుతూ రాకపోకలు సాగిస్తున్నారు. కొన్ని వాహనాలు మధ్యలో మొరాయించడంతో వారు మరింత ఇబ్బందులు ఎదుర్కొన్నారు. లోతట్టు ప్రాంతాల నుంచి ఇంకా వరద నీరు నివాసాల చుట్టూ నిల్వ ఉండడంతో 18 పాఠశాలలకు సెలవు ప్రకటించారు. పాశర్లపూడి లంకలో గోడి తిప్పరేవులోను, పాశర్లపూడి పల్లవపాలెం, శ్రీ రామ పేట ప్రాంతాల రోడ్లు ఇంకా వరద నీటిలో చిక్కుకున్నాయి



అప్పనపల్లిలో నదీ కోతను పరిశీలిస్తున్న జనసేన శ్రేణులు

బాల బాలాజీ ఆలయంలో శానిటేషన్ పనులు

అప్పనపల్లి బాల బాలాజీ ఆలయం చుట్టూ వరద నీరు చుట్టుముట్టడంతోవరద తగ్గిన నేపథ్యములో శుక్రవారం మంచినీటితో శుభ్రం చేసి శానిటేషన్ పనులు చేపట్టినట్లు ఆలయ సహాయ కమిషనర్ సత్యనారాయణ తెలిపారు. శనివారం భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున వారు అవస్థలు పడకుండా మామిడికుదురు నుంచి బాల బాలాజీ ఆలయానికి ద్విచక్ర వాహనాల ద్వారా చేరుకోవచ్చన్నారు. పాశర్లపూడి సెంటరు, మామిడికుదురు సెంటర్లలో భక్తులకు సహాయంగా ఆలయ సిబ్బందిని సహాయకులుగా నియమించామన్నారు.

నది కోత పరిశీలన

అప్పనపల్లిలో శ్రీ బాల బాలాజీ స్నాన ఘట్టానికి రెండు వైపులా నదీ కోత కు గురవుతున్న తీర ప్రాంతాన్ని శుక్రవారం స్థానిక జనసేన నాయకులు కంకిపాటి నరసింహారావు పరిశీలించారు. శాలివాహన పేట, యాదవపేట బొంతు వారి పేట ప్రాంత వాసులు తమ నివాసగృహాల సమీపంలో నదీ కోత ప్రతి ఏటా శృతిమించి నదీ గర్భం లో కలిసిపోయే ముప్పు పొంచి ఉందని వారు విన్నవిం చారు. ఈ విషయమై ఎంఎల్ఏ దష్టికి తీసుకువెళ్లి గ్రోయిన్స్, రివిట్మెంట్ నిర్మాణానికి కృషి చేస్తానని వారికి హామీ ఇచ్చారు



ముమ్మిడివరం మండలం గురజాపులంకలో వరద పరిస్థితి

వరద ముంపు బాధితులను ఆదుకుంటాం

రామచంద్రపురం: వరదలు కారణంగా ముంపున గురైన బాధితులను అన్ని విధాల ఆదుకుంటామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. కె. గంగవరం మండలంలోని కోటిపల్లిలో వరద ముంపునకు గురైన మత్స్యకారుల కాలనీలో ఆయన శుక్రవారం పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ వరద ముంపులో ఉన్న ఇళ్లను. బాధితులను కలసి మాట్లాడారు. ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని, నష్టపరిహారం అందజేసే ఏర్పాటు చేస్తాను అని బాధిత కుటుంబాలకు హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం చంద్రబాబు సారథ్యంలో వరద బాధితులను తక్షణ సహాయం అందజేసి ఆదుకుంటుందని, నిరంతరం ప్రభుత్వ అధికారులు వరద బాధితులకు అన్ని విధాల సహాయ సహకారాలు అందజేశారు అన్నారు.అదేవిధంగా కోటిపల్లిలో నష్ట పరిహార అంచనాలు నమోదు చేయాలని రెవెన్యూ అధికారి సూర్యారావును, అధికారులను మంత్రి ఆదేశించారు. ఆయన వెంట టిడిపి నాయకులు పప్పుల శ్రీనుబాబు, సుభాష్ సేవా సమితి సభ్యులు, గొడవర్తి రామకృష్ణ, చీకట్ల సోమేశ్, మతుకుమిల్లి సుబ్రహ్మణ్యం, సుంకర సాయి, కోటిపలి గ్రామ పెద్దలు, మండలరెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.



కపిలేశ్వరపురంలో పుష్కర ఘాట్ వద్ద తగ్గిన వరద ఉధృతి



అప్పనపల్లి బాల బాలాజీ ఆలయ ఆవరణంలో శానిటేషన్ పనుల నిర్వహణ



వరద ముంపున కు గురైన కోటిపల్లిలో పర్యటిస్తున్న మంత్రి సుభాష్

ప్రచారానికే పరిమితం

- రోడ్ షోకే వైఎస్ జగన్ ప్రాధాన్యం
- అనుకూల ప్రాంతాల్లోనే పర్యటన
- ప్రభుత్వంపై విమర్శలకే పరిమితం

ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి

మాజీ సీఎం, వైసిపి అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఏలేరు వరద బాధిత ప్రాంతాల్లో పర్యటించారు. పిఠాపురం అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని పలు గ్రామాల్లో ఆయన పర్యటన సాగింది. అయితే ఆ సందర్భంగా వైఎస్ జగన్ పూర్తిగా రోడ్ షోకి పరిమిత మయ్యారు. కనీసం వరద ప్రభావిత ప్రాంతాలకు గానీ, పొలాల్లోకి గానీ వెళ్లిన దాఖలాలు లేవు. కేవలం రోడ్డు వెంబడి సాగుతూ, మార్గం మధ్యలో అక్కడక్కడా ఆగి, బాధితులను పలకరించడం మినహా పెద్దగా ఓదార్చేందుకు కూడా ప్రాధాన్యత ఇవ్వలేదు. పిఠాపురం రూరల్ మండలంలో ప్రారంభించి యు.కొత్తపల్లి మండలంలోని పాత ఇసుకపల్లి, నాగులాపల్లి, రమణక్కపేట గ్రామాల్లో ఆయన పర్యటన సాగింది. దాదాపు 8 కిలోమీటర్ల దూరానికి ఆరు గంటల సమయం తీసుకున్నారు. మార్గం మధ్యలో ఆగి పొలాల్లోకి దిగుతారని అంతా భావించినా జగన్ దానికి సిద్ధపడలేదు. కాన్వాయ్‌పై నుంచి కేవలం అభివాదం చేసుకుంటూ మాత్రమే ముందుకు సాగారు. నాగులపల్లి, రమణక్కపేట గ్రామాల్లోనే సుమారుగా 5 గంటలపాటు రోడ్ షో పర్య టన సాగింది. ముంపు ప్రభావితం అయిన పొలాల్లోకి గానీ, కాలనీల్లోకి గాని వెళ్లకుండానే జగన్ ముందుకు సాగారు. తొలుత కాన్వాయ్ వాహ నంలోనూ, ఆ తర్వాత ట్రాక్టర్ మీద ప్రయాణానికే పరిమి తమయ్యారు. ముగింపుగా రమణక్కపేట గ్రామంలో మీడియాతో మాట్లాడారు. ప్రభుత్వ నిర్లక్ష్యం మీద మండిపడ్డారు.

అనుకూల ప్రాంతాల్లోనే పర్యటన

గత ప్రభుత్వ హయాంలో వైఎస్ జగన్ ఏలేరు ఆధునీకరణ పనులను ఏమాత్రం పట్టించుకోలేదు. అయితే ఇటీవల వచ్చిన వరదల ప్రభావానికి గురైన ప్రాంతాలు, పొలాలు పూర్తిగా నీట మునిగాయి. అయితే వైసిపి అధినేత పర్యటన పూర్తిగా ముంపునకు గురైన ప్రాంతాల్లో ఉంటుందని అంతా భావించారు. అయితే జగన్‌కు వ్యతిరేక పరిస్థితులు ఎదురయ్యే అవకాశం ఉన్న నేపథ్యంలో వైసిపికి అనుకూలంగా ఉన్న ప్రాంతాల్లో మాత్రమే పర్యాటన షెడ్యూల్‌ను ఖరా రు చేసుకున్నారని కూటమి నేతలు ఆరోపించారు. ప్రజలు నిలదీస్తారని కారణంతోనే 6 గంటల పాటు సాగిన టూర్ కేవలం రెండు, మూడు గ్రామాలకు మాత్రమే పరిమితమైందని విమర్శిస్తు న్నారు. తొలుత భద్రతా లోపం కారణంగా 10 నిమిషాలపాటు జగన్ హెలి కాప్టర్‌లోనే ఉండిపోవాల్సి వచ్చింది. దీంతో పెద్ద సంఖ్యలో కార్యకర్తలు, అభిమా నులు హెలిప్యాడ్ చుట్టూ గుమిగుడారు. వారిని నిలువ రించడంలో పోలీసులు పూర్తిగా విఫలం ఆయినట్లు విమర్శలు వెల్లువెత్తాయి.



పిఠాపురంలో ప్రజలకు అభివాదం చేస్తున్న జగన్

ప్రభుత్వంపై విమర్శలకే పరిమితం

వైఎస్ జగన్ పర్యటన అంతా కూటమి ప్రభుత్వంపై విమర్శలకే పరిమితం అయ్యారు. అబద్ధాలు చెప్పడంలో చంద్రబాబు గ్లోబెల్స్‌కు తమ్ముడు వరుస అవుతాడని ఎద్దేవా చేశారు. చంద్రబాబు ప్రభుత్వం వచ్చి నాలుగు నెలలు అయింది. ఏం జరిగినా దానికి కారణం జగనే అని అంటున్నాడు. విజయవాడలో వరదలు వస్తే జగన్, ఏలేరు వరదలు వస్తే జగన్, ఏపీలో కోవిడ్ వస్తే జగన్. చంద్రబాబు హయాంలో ఏమీ చేయలేకపోయినా జగనే కారణమంటూ తన పేరును జపిస్తున్నారన్నారు. ఇంతవరకు ప్రభుత్వం ఈక్రాప్ నమోదు చేయలేదు. ఆర్‌బికే వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేశారు. సచివాలయాలను నాశనం చేశారు. వాలంటీర్ వ్యవస్థను కను మరుగు చేశారు. రైతులకు ఇవ్వాల్సిన ఉచిత పంటల బీమాను గాలికొది లేశారు. ఏలేరు వరదతో కష్టానికి లోనైన రైతులు, బాధితులను పరామర్శిం చేందుకు వచ్చిన ఆయన ఎన్నికల్లో ఒకరిపై ఒకరు బురద చల్లుకుం టున్న మాదిరిగా ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలను ఇక్కడ ప్రస్తావించడంతో పరిశీలకులు ముక్కున వేలేసుకున్నారు. చంద్రన్న వస్తే రూ.20 వేల ఇస్తానని మోసం చేశారు. రూ.15 వేలు ఇస్తానని బడి పిల్లలను మోసం చేశారు. 18 సంవత్సరాల నిండిన ప్రతి మహిళకు నెలకు రూ.1500 చొప్పున ఇస్తామని చెప్పారు. 50 ఏళ్ల దాటిన మహిళలకు రూ. 18వేలు ఇస్తానని అక్కచెల్లెమ్మలను మోసం చేశారు. ఇలా చంద్రబాబు ఎన్నికల హామీలను అమలు చేయడం లేదంటూ తన ప్రసంగాన్ని సాగించారు.

నేడు పాఠశాలలకు వర్కింగ్ డే

ప్రజాశక్తి-ముమ్మిడివరం

జిల్లాలోని అన్ని పాఠశాలలకు నేడు 14న రెండవ శనివారం వర్కింగ్ డే గా ప్రకటించినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి ఎం.కమల కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో గత మూడు నెల లో అధిక వర్షాల కారణంగా విద్యార్థుల రక్షణ దృష్ట్యా పాఠశాలలకు కాంపెన్సటరీ సెలవులు ఇచ్చారన్నారు. ఆ సెలవులకు పరిహారంగా 14న శనివారం జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రయివేటు యాజమాన్యాల్లోని పాఠశాలలు కాంపెన్సేటరీ వర్కింగ్ డే గా పని చేయవలసిందిగా ఆదేశాలు జారీ చేశారు.ఈ మేరకు జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం నుండి డివైఇఒ, ఎంఇఒలకు పాఠశాలలకు ఉత్తర్వులు జారీ చేశారు.

5కె రన్ విజయవంతం

ప్రజాశక్తి-అమలాపురం

జిల్లాలో యూత్ ఫెస్ట్ 5 కె రన్ మారథాన్ విజయవంతమైందని జిల్లా లెప్రసీ, ఎయిడ్స్, టిబి. నియంత్రణ అధికారి సిహెచ్‌వి.భరత లక్ష్మి, శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ 5 కె రన్ ర్యాలీలో జిల్లా లోని వివిధ కాలేజీ విద్యార్థులు పాల్గొన్నారని అన్నారు. ఈ ర్యాలీని భట్నవిల్లి వై. జంక్షన్ నుంచి పేరూరు వై.జంక్షన్ వరకు నిర్వహించామన్నారు. అలాగే విద్యార్థులకు జిల్లా స్థాయి క్విజ్ పోటీలు కూడా నిర్వహించామని తెలిపారు. విజేతలకు కలెక్టరే కార్యాలయంలో కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ చేతుల మీదుగా సర్టిఫికెట్స్, నగదు పురస్కారం అందించామని తెలిపారు.

కార్టూ'నిజం'



వరద బాధితులకు నిత్యావసరాల అందజేత

ప్రజాశక్తి-రావులపాలెం

ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా శాఖ, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో రావులపాలెం నుంచి సిద్ధం చేసిన కిరాణా వస్తువులు, కూరగాయలను విజయవాడ వరద బాధితుల కోసం తరలించారు. వీటిని శుక్రవారం విజయవాడ వరద బాధితులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి యూటిఎఫ్ జిల్లా నాయకులు, రాష్ట్ర నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు నక్కా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ యుటిఎఫ్ ఆధ్వర్యంలో విజయవాడ వరద బాధితులకు అందించేదుకు భోజన శాలలకు కూరగాయలు, కిరాణా పంపిణీ చేయడం అభినందనీయం అన్నారు. యుటిఎఫ్ సామాజిక స్పృహతో పని చేస్తున్నటువంటి సంఘం అని గతంలో రాష్ట్ర వ్యాప్తంగా ప్రకృతి వైపరీత్యాలు సంబంధించిన సందర్భంగా యుటిఎఫ్ అనేక ప్రాంతాల్లో ప్రజల దరినీ ఆదుకునేందుకు వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించిందని సందర్భంగా తెలిపారు. 2021 కోనసీమ జిల్లాలో వరదల సంబంధించిన సందర్భంగా అనేక గ్రామాల్లో ప్రజలందరికీ నిత్యవసర వస్తువులు అందించమని ఈ సందర్భంగా గుర్తు చేశారు. యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్.జ్యోతిబసు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండివి సుబ్బారావు మాట్లాడుతూ యుటిఎఫ్ సామాజిక సేవా కార్యక్రమాల్లో ఎప్పుడూ ముందుం టుంద న్నారు. ఈ సామాజిక సేవ కార్యక్రమాలకు సహక రిస్తున్న ఉపాధ్యాయులు అందరికీ అభినందనలు తెలియజేశారు. గత 10రోజులుగా ప్రజా సంఘాల కార్యకర్తలు అందరూ వరద బాధితులకు ఆహారం తయారు చేసి అందిస్తున్న వారందరిని అభినంది ంచారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి మనోహర్, జిల్లా ప్రధాన నాయకత్వం వైవి ఎస్ఎన్.బాలాజీ, జి.రాజు, జి.సీతాదేవి, టి.విజయకష్ణ, వి.సోమేశ్వరరావు, శ్రీధర్, ఎం.రవి, ప్రజాసంఘాల నాయకులు డివి.కృష్ణ, ఆంద్రా మాల్యాద్రి, కారెం వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



రావులపాలెం నుంచి యుటిఎఫ్, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో సిద్ధంచేసిన నిత్యావసరాలు

హిందీ భాషలో ప్రావీణ్యం సాధించాలి

ప్రజాశక్తి-రాజోలు

దేశంలోని అన్ని ప్రాంతాల్లో హిందీ మాట్లాడుతున్నారని, ఈ భాషపై విద్యార్థులు ప్రావీణ్యం సాధించాలని జన విజ్ఞానవేదిక మలికి పురం మండల కన్వీనర్ పివివి.వర ప్రసాద్ అన్నారు. శుక్రవారం మలికిపురం మండలం విశ్వేశ్వరరా యపురం వివేకనంద ఇంగ్లిషు మీడియం హైస్కూల్లో హిందీ భాషా దినోత్సవం జరిగింది.ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ స్వాతంత్ర సమరంలో హిందీ భాషను ఆయుధంగా మలచుకొని పోరాటం చేశారని గుర్తు చేశారు.1949లో సెప్టెంబర్ 14న రాజ్యాంగ పరిషత్ లో హిందీ భాషను 270 భాషల్లో జాతీయ భాషగా అధికారికంగా గుర్తించిందన్నారు. ప్రతి ఒక్కరు హిందీ భాషలో ప్రావీణ్యం సాధించాలన్నారు. విద్యార్థులు హిందీ భాష ప్రాముఖ్యతను తెలియజేసేలా మానవహారంగా ఏర్పడి బాషాభిమానాన్ని చాటుకున్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



హిందీ భాష అక్షర రూపంలో వివేకానంద విద్యార్థుల ప్రదర్శన

సమన్వయంతోనే మండలాభివృద్ధి

ప్రజాశక్తి-ఆత్రేయపురం

అధికారులు, ప్రజాప్రతినిధులు మండలాభివృద్ధికి కృషి చేయాలని ఎంపిడిఒ నాతి బుజ్జి అన్నారు. మండల సర్వసభ్య సమావేశం ఎంపిపి కుండ అన్నపూర్ణ అధ్యక్షతన శుక్రవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించారు. మండల సర్వసభ్య సమావేశానికి పంచాయతీరాజ్ ఎఇ, డ్రెయినేజీ శాఖ ఎఇ హాజరువాకపోవడంతో ఎంపిటిసి సభ్యులు, సర్పంచులు వారిపై ధ్వజమెత్తారు. ప్రతి సమావేశానికి వారు రావడం లేదు అని మండలంలో సమస్యలు పట్టిపీడిస్తున్నాయంటూ వారిపై మండిపడ్డారు. ప్రజా ప్రతినిధులు పలు సమస్యలను సభ దృష్టికి తీసుకువచ్చారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు పి.బంగార్రాజు, ఎన్.రాణి, ఎంపిడిఒ నాతి బుజ్జి, తహశీల్దార్ టి.రాజేశ్వరరావు, పరిపాల అధికారి టివి.సురేందర్ రెడ్డి, సర్పంచులు శ్రీరామ చంద్రమూర్తి, జుజ్జువరపు శ్యామల, గెడ్డం సుధా, పాల నాగేశ్వరరావు, ఎంపిటిసి సభ్యులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిడిఒ

సీతారాం ఏచూరి మరణం తీరని లోటు



రాజోలులో ఏచూరి చిత్రపటం వద్ద సిపిఎం నేతల నివాళి

ప్రజాశక్తి-రాజోలు

సిపిఎం అఖిల భారత ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మరణం దేశ రాజకీయాలకు తీరని లోటని సిపిఎం జిల్లా కమిటి సభ్యులు పీతల రామచంద్రరావు తెలిపారు. శుక్రవారం రాజోలు అంబేద్కర్ భవనంలో ఏచూరి చిత్రపటానికి సీనియర్ నాయకులు రామచంద్రరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రామచంద్రరావు మాట్లాడుతూ సీతారాం ఏచూరి విద్యార్థి దశ నుంచే వామపక్ష సంఘాల్లో చురుకుగా పని చేశారన్నారు. ఢిల్లీ జెఎన్‌యులో ఎకానామిక్స్ విభాగంలో గోల్డ్ సాధించినట్లు తెలిపారు. రెండు సార్లు రాజ్యసభకు ఎనికై ప్రజల సమస్యలు, ప్రభుత్వ రంగం ప్రాధాన్యత, రాజ్యాంగం విధానాలు తదితర సమస్యలపై పార్లమెంటు లో అయన ప్రసంగాలకు ఉత్తమ పార్లమెంటేరియన్ అవార్డు అందుకున్నారని తెలిపారు. సిపిఎం అఖిల భారత ప్రధాన కార్యదర్శి 3 సార్లు ఎనికై అత్యంత్య కీలమైన సమయంలో పార్టీని సమర్ధ వంతంగా ముందుకు నడిపించినట్లు తెలిపారు. కేంద్రంలో యుపిఎ-1 ప్రభుత్వం ఏర్పాటులో కీలక భూమిక పోషించినట్లు గుర్తుచేశారు. ఏచూరి 50 సంవత్సరాలకు పైగా ప్రజా జీవితంలో కార్మిక, రైతు, ఉద్యోగ, ప్రజల పక్షాన పోరాడినట్లు తెలిపారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకుపోవడమే సిపిఎం కార్యకర్తల కర్తవ్యమని తెలిపారు. ఆయన చూపిన బాటలో నడుస్తామని నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో రాజోలు సిపిఎం శాఖ కార్యదర్శి బుంగ సత్యనారాయణ, మలికిపురం శాఖ కార్యదర్శి చెవ్వాకుల సూర్యప్రకాశరావు, తాడి శ్రీరామమూర్తి,బళ్ళ పర్వతాలు,పీతల రాజశేఖర్ పలువురు ఉన్నారు.

ప్రజా పోరాట యోధుడు ఏచూరి

ముమ్మిడివరం: ప్రజా పోరాట యోధుడు, సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మృతి ప్రజా ఉద్యమాలకు తీరని లోటని ముమ్మిడివరం సిపిఎం నాయకులు అన్నారు. నగర పంచాయతీ పరిధిలోని స్థానిక సిపిఎం కార్యాలయం వద్ద శుక్రవారం మండల కార్యదర్శి సఖిలే సూర్యనారాయణ ఆధ్వర్యంలో ఏచూరి సంస్మరణ సభ జరిగింది. ఈ సభకు ముఖ్య అతిథిగా పాల్గొన్న దుర్గాప్రసాద్ ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు ర్పించారు. ఈ సందర్భంగా దుర్గాప్రసాద్ మాట్లాడుతూ ఏచూరి మృతి సిపిఎంకు, కార్మిక వర్గానికి తీరని లోటు అన్నారు. ఆయన చేసిన పోరాటాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో అజయ్ కుమార్, దొమ్మేటి రాఘవులు, పాము బాలయ్య జి.వీర్రాజు, పోలమూరు శ్రీనివాసరావు, సత్తిబాబు శీను, బాబు లక్ష్మణరావుతో పాటు పలువురు పాల్గొన్నారు.



ముమ్మిడివరంలో ఏచూరిచిత్రపటం వద్ద సిపిఎం నేతల నివాళి

ఏచూరి మృతికి డిసిసి అధ్యక్షుని సంతాపం

మామిడికుదురు: సిపిఎం అఖిల భారత ప్రధాన కార్యదర్శిసీతారాం ఏచూరి మృతి పట్ల డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, పి.గన్నవరం మాజీ ఎంఎల్ఎ కొండేటి చిట్టిబాబు శుక్రవారం సంతాపం వ్యక్తం చేశారు అట్టడుగు వర్గాల ప్రజలతో సీతారాం ఏచూరికి మంచి అనుబంధముందని గుర్తు చేశారు. ఏచూరి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

మెడికల్ పింఛన్లు పొందుతున్న వారిలో అనర్హులే అధికం : కలెక్టర్

ప్రజాశక్తి-అమలాపురం

జిల్లాలో మెడికల్ పింఛన్లు పొందుతున్న వారిలో అనర్హులు అధికంగా ఉన్నట్లు క్షేత్రస్థాయి పరిశీలనలో తేలిందని జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మంచానికి లేదా వీల్ చైర్కే పరిమితమైన వారు, వారి బాగోగులు చూసుకునే వ్యక్తులు జీవనం గడపడానికి రాష్ట్ర ప్రభుత్వం మెడికల్ పింఛన్ల కింద ప్రతి నెల రూ.15 వేలు అందిస్తుందన్నారు. కొంతమంది వ్యక్తులు మెడికల్ బోర్డుల ద్వారా మంచానికే పరిమితమైనట్లు తప్పుడు ధృవపత్రాలు పొంది అర్హత లేకపోయినా మెడికల్ పింఛన్లు పొందుతున్నట్లు ఫిర్యాదులు అందడంతో క్షేత్రస్థాయిలో పరిశీలించడానికి అయిదు వైద్యాధికారుల బృందాలను నియమించామన్నారు. గత నెల రోజుల నుంచి లబ్ధిదారుల ఇంటికి వెళ్లి వెరిఫికేషన్ చేశారన్నారు. ఈ బృందాలు జిల్లా లో మెడికల్ పింఛన్లు పొందుతున్న 668 మంది ఇంటికి వెళ్లి మెడికల్ పింఛన్లు పొందుతున్న వ్యక్తులు అర్హులా కాదా అని పరిశీలించి నివేదిక సమర్పించారన్నారు. మెడికల్ పింఛన్లు పొందుతున్న 668 మందిలో 374 మంది రూ.15 వేలు మెడికల్ పెన్షన్లు పొందడానికి అర్హులని తేలిందన్నారు. 255 మంది మెడికల్ పింఛన్లు పొందడానికి అనర్హులని, కాని వికలాంగ పింఛన్లు రూ.6 వేల పొందడానికి అర్హులన్నారు. 26 మంది మాత్రం ఎటువంటి పెన్షన్లు పొందడానికి అర్హులు కాదని డాక్టర్ల బృందం నివేదించింది అన్నారు.

జాబ్ మేళాలో 87 మందికి ఉద్యోగాలు

ప్రజాశక్తి-ముమ్మిడివరం

ముమ్మిడివరం ఎయిమ్స్ కళాశాలలోని జిల్లా నైపుణ్యాభివద్ధి కార్యాలయంలో శుక్రవారం రాష్ట్ర నైపుణ్యాభివద్ధి సంస్థ జిల్లా ఉపాధి కార్యాలయ సంస్థ ఆధ్వర్యంలో శనివారం జాబ్ మేళా నిర్వహించారు. ఈ జాబ్ మేళాకు 187 మంది హాజరు కాగా మూడు కంపెనీలకు సంబంధించిన 87 మంది ఉద్యోగ అర్హత సాధించారు. జిల్లా ఉపాధి అధికారి వసంత లక్ష్మి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న జాబ్ మేళా స్కిల్ డెవలప్మెంట్ ద్వారా ఇచ్చే శిక్షణ నిరుద్యోగ యువతకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. జిల్లా స్కిల్ డెవలప్మెంట్ అధికారి పి.లోక్ మాన్ మాట్లాడారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఆనందబాబు, ఒ.నాగబాబు, జిల్లా ప్లేస్ మెంట్ ఆఫీసర్ కె.రాజేంద్రప్రసాద్, కంపెనీ హెచ్ఆర్‌లు, స్కిల్ హబ్ కో-ఆర్డినేటర్ శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

రైస్ మిల్లర్ల సమస్యల పరిష్కారానికి కృషి

ప్రజాశక్తి - ఆలమూరు

రైస్ మిల్లర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని కొత్తపేట నియోజకవర్గ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు, పారిశ్రామికవేత్త వంటిపల్లి పాపారావు అన్నారు. కొత్తూరు ఎస్జేఆర్ పంక్షన్ హాల్లో నియోజకవర్గ రైస్ మిల్లుల అసోసియేషన్ నూతన కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవం ఆయన అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. నూతనంగా ఏకగ్రీవంగా ఎన్నికైన కొత్తపేట నియోజకవర్గ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షునిగా కొత్తపేట ఎంఎల్ఎ బండారు సత్యానందరావు, అధ్యక్షునిగా వంటిపల్లి పాపారావు, కార్యదర్శిగా సత్తి బామిరెడ్డి, ఉపాధ్యక్షులుగా రాయుడు సుభాకర్, సయ్యపరాజు బంగారురాజు, కోశాధికారిగా వెత్సా సూర్య కోటి ప్రకాష్ రావు, సంయుక్త కార్యదర్శిగా ఉండమట్ల పరమేష్ ప్రమాణం చేశారు. కార్యక్రమంలో మాజీ శాసనమండలి ఉపాధ్యక్షుడు రెడ్డి సుబ్ర మణ్యం, జనసేన నియోజకవర్గ ఇన్చార్జ్ బండారు శ్రీనివాసు, టిడిపి సీనియర్లు కెవి.సత్యనారాయణరెడ్డి, ఆకుల రామకృష్ణ, యువ నాయకుడు బండారు కృష్ణ సందీప్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం నూతన సంఘ నాయకులను ఘనంగా సన్మానించారు.



రైస్ మిల్లర్స్ అధ్యక్షుడు పాపారావుకు సత్కారం

సాయం కోసం కిడ్నీ బాధితుని ఎదురుచూపులు

ప్రజాశక్తి-రావులపాలెం

డిగ్రీ చదువుతున్న విద్యార్థికి రెండు కిడ్నీలు పాడయ్యాయి. తీవ్ర అనారోగ్యానికి గురైన ఆ విద్యార్థి దాతల సాయం కోసం ఎదురుచూస్తున్నాడు. కపిలేశ్వరపురం మండలం అద్దంకి వారి లంకకు చెందిన మానేపల్లి కార్తీక్ రావులపాలెం ప్రభుత్వ డిగ్రీ కళాశాల్లో చదువుతున్నాడు. ప్రస్తుతం తీవ్ర అనారోగ్యంతో కాకినాడలోని ఒక ప్రయివేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. కుమారుడికి చికిత్స చేయడానికి రూ.లక్షల్లో ఖర్చవుతుందని డాక్టర్లు చెప్పారు. బాధితుడి తల్లిదండ్రులు దాతల సాయం కోసం ఎదురుచూస్తున్నారు. విషయం తెలుసుకున్న అదే కళాశాల విద్యార్థులు, పూర్వ విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది శుక్రవారం రూ.28 వేల సాయం అందజేశారు. సాయంచేయాలనే దాతలు 6305049320 నెంబరుకు ఫోన్ పే ద్వారా విద్యార్థి వైద్యానికి సహకరించాలని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి శ్రీనివాసరావు కోరుతున్నారు.

నేరాలు ఘోరాలు

మహిళను రక్షించిన రైల్వే పోలీసులు

ప్రజాశక్తి - సామర్లకోట

జీవితంపై విరక్తి చెంది రైలుక్రింద పడి ఆత్మహత్య చేసుకునేందుకు ప్రయత్నించిన మహిళను రైల్వే పోలీసులు కాపాడి బంధువులకు అప్పగించిన సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది. జిఆర్‌పి ఎస్‌ఐ బి.లోవరాజు అందించిన వివరాల ప్రకారం.. .సామర్లకోట రైల్వేస్టేషన్‌లో శుక్రవారం ఉదయం 11గంటల ప్రాంతంలో ఒకటవ ప్లాట్‌ఫారంపై పిసి వైవి.నారాయణతో కలిసి తిరుగుతుండగా ఓవర్ బ్రిడ్జి వద్ద నరాల భవాని ఏడుస్తూ పట్టాలపై నడుచుకుంటూ వందే భారత్ రైలుకు ఎదురుగా వెడుతుండగా ఆమెను కాపాడి స్టేషన్ కు తీసుకెళ్లినట్టు చెప్పారు. అనంతరం ఎఫ్‌కె.పాలెం గ్రామంలోని కుటుంబీకులకు సమాచారం అందించినట్టు చెప్పారు. వారు వచ్చిన తరువాత ఆ మహిళను కుటుంబీకులకు కౌన్సిలింగ్ ఇచ్చి పంపించినట్టు ఎస్‌ఐ లోవరాజు తెలిపారు.

ట్రావెల్ బస్సు ఢీకొని వ్యక్తి మృతి

ప్రజాశక్తి - కాజులూరు

ట్రావెల్ బస్సు ఢీకొని ఒక వ్యక్తి మృతి చెందాడు. గొల్లపాలెం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...రాయవరం మండలం చెల్లూరు శివారు ఎర్రమట్టిపురంకి చెందిన కురిపూడి శ్రీనివాస్ తన కుమార్తెను చూసేందుకు గొల్లపాలెం వచ్చాడు. ఆయన మనవరాలు తినుబండారాల కోసం మారాం చేసింది. దీంతో మనవరాలిని తీసుకుని ద్విచక్రవాహనంపై సెంటర్‌కు వచ్చి తినుబండారాలు కొనుగోలు చేసి ఇంటికి బయలుదేరాడు. ఈ నేపథ్యంలోనే కాకినాడ వెళున్న ప్రయివేటు ట్రావెల్ బస్సు ఢీకొట్టింది. దీంతో మోటార్ బైక్‌పై ఉన్న మనవరాలు పక్కకు ఎగిరిపడి స్వల్పగాయాలతో బయటపడగా, శ్రీనివాస్ అక్కడికక్కడే మృతి చెందాడు. మృతునికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కాకినాడ జిజిహెచ్‌కు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తులసిరామ్ తెలిపారు.

పేకాట శిబిరంపై పోలీసుల దాడి

ప్రజాశక్తి - జగ్గంపేట

మండలంలోని మల్లిశాల గ్రామ శివారున రహస్యంగా నిర్వహిస్తున్న పేకాట శిబిరంపై ఎస్‌ఐ రఘునాథరావు సిబ్బందితో కలిసి దాడి చేశారు. ఈ దాడిలో ఐదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారి నుంచి రూ.10,200 నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్‌ఐ తెలిపారు. వీరిపై కేసు నమోదు సి కోర్టులో హాజరుపర్చారు.

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో జైలు

ప్రజాశక్తి - ఏలేశ్వరం

ఇటీవల డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో పట్టుపడ్డ ఇద్దరు నిందితులకు ప్రత్తిపాడు న్యాయస్థానం 3 రోజుల సాధారణ జైలు శిక్ష విధించినట్లు ఎస్‌ఐ ఎం.రామలింగేశ్వరరావు తెలిపారు.. మద్యం సేవించి, లైసెన్స్ లేకుండా, మైనర్లు వాహనాలు నడిపితే కేసులు తప్పవు అని ఆయన హెచ్చరించారు.

గుళికలు కలిసిన టీ తాగడంతో ఇద్దరి మృతి

ప్రజాశక్తి - రాజానగరం

టీ పొడి అనుకుని పొరపాటున పురుగుల మందు వేసుకుని తాగిన వృద్ధ దంపతులు మృతి చెందారు. ఈ గటన రాజానగరం మండలం పల్లకడియంలో శుక్రవారం చోటుచేసుకుంది. ఎస్‌ఐ మనోహర్ తెలిపిన వివరాల మేరకు పల్లకడియంలో వెలుచూరి గోవింద్(75), అప్పాయమ్మ (70) దంపతులు జీవిస్తున్నారు. వీరి ఇంటి ఆవరణంలో ఒక కోతి పంటలకు వేసే క్రిమి సంహారక గుళికల మందు ప్యాకెట్‌ను తీసుకొచ్చి పడేసింది. అప్పాయమ్మకు కంటి చూపు తక్కువగా ఉండడంతో శుక్రవారం ఉదయం గుళికల మందు ప్యాకెట్‌ను టీపొడి ప్యాకెట్‌గా భావించింది. గుళికలను వేసుకుని టీ పెట్టింది. భర్తతో కలిసి ఈ టీని తాగింది. తాగిన కొద్దిసేపటికి గోవిందు, అప్పాయమ్మ నోటి నుంచి నురగలు కక్కారు. గమనించిన స్థానికులు వెంటనే వారిని రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో ఇరువూరు మృతి చెందారు. దీనిపై ఎస్‌ఐ మనోహర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. వారికి వివాహిత అయిన ఒక కుమార్తె ఉంది.

అత్యాచారం కేసులో నిందితునికి జైలు, జరిమానా

ప్రజాశక్తి - అమలాపురం రూరల్

అత్యాచారం ఘటన కేసులో నిందితునికి 7 సంవత్సరాల జైలు శిక్ష, రూ.5 వేలు జరిమానా విధించినట్లు జిల్లా ఎస్‌పి కృష్ణారావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వివరాలు ఇవి.. అమలాపురం మండలం సాకుర్రు గ్రామానికి చెందిన నేలపూడి వీర వెంకట సత్యనారాయణ అదే గ్రామంలో యువతిని అత్యాచారయత్నం చేసే సమయంలో ఆమె కేకలు వేసింది. దీంతో యువతి అమ్మమ్మ విప్పర్తి వెంకట నారాయణమ్మ రావడంతో ఆమెను కొట్టి నిందితుడు పారిపోయాడు. యువత ఇచ్చిన ఫిర్యాదు మేరకు 2023 ఫిబ్రవరి 7న అప్పటి ఎస్‌ఐ పరదేశి కేసు నమోదు చేసి దర్యాప్తు చేసి నిందితున్ని అరెస్టు చేసి జైలుకు తరలించారు. అనంతరం రాజమహేంద్రవరం మహిళా కోర్టులో కేసు నిరూపణ కావడంతో న్యాయమూర్తి బెన్నయ్యనాయుడు నిందితునికి జైలు శిక్ష విధించారు. ప్రాసిక్యూషన్ తరపున మారిశెట్టి నాగేశ్వరావు కేసు వాదించారు. కేసు దర్యాప్తుల్లో కీలక అధికారులుగా పనిచేసిన సిఐ పి.వీర బాబు, ఎస్‌ఐ వై.శేఖర్‌బాబును ఆయన అభినందించారు.

ఇంటింటికీ సురక్షిత తాగునీరు

ప్రజాశక్తి - పి.గన్నవరం

ఇంటింటికి సురక్షిత తాగునీరు అందించడమే లక్ష్యంగా ప్రణాళికలు రూపొందించామని పి.గన్నవరం ఎంఎల్‌ఎ గిడ్డి సత్యనారాయణ అన్నారు. ముంగండ ఆర్‌డబ్ల్యూ ఎస్ ప్రాజెక్టు వద్ద రూ.25 లక్షల వ్యయంతో నిర్మించే నూతన ఫిల్టర్లు నిర్మాణ పనులకు ఆయన శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఎన్నికల ప్రచార హామీలో భాగంగా సురక్షిత తాగునీటి కై ఆర్‌డబ్ల్యూఎస్ అధికారుల సమీక్షించి అదనపు ఫిల్టర్ ఏర్పాటు నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఆర్డబ్ల్యూఎస్ జెఇ కళ్యాణ చక్రవర్తి మాట్లాడుతూ ఫిల్టర్స్ సామర్థ్యం సరిపోకపోవడంతో నూతనంగా నిర్మించిన అదనపు ట్యాంకులు ప్రారంభించ లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గనిశెట్టి నాగలక్ష్మి, సర్పంచ్ కుసుమ చంద్రకళ వెంకటేశ్వరరావు, పి.గన్నవరం సర్పంచ్ బొండాడ నాగమణి, అధికారులు పాల్గొన్నారు.



వాటర్ ట్యాంకు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎంఎల్‌ఎ దివ్య

మంచినీటి పథకం పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి - అన్నవరం

గ్రామస్తుల దాహార్తిని తీర్చే రక్షిత మంచినీటి పథకం పనులకు ఎంఎల్‌ఎ యనమల దివ్య శంకుస్థాపన చేశారు. శుక్రవారం తొండంగి మండలం గోపాలపట్నం గ్రామంలో జరిగిన శంకు స్థాపన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రజా అవసరాలకు అనుగుణంగా అనేక అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు యనమల రాజేష్, మండల టిడిపి అధ్యక్షుడు చొక్కా అప్పారావు, జిల్లా మత్స్య కార సంఘం అధ్యక్షుడు కోడా వెంకటరమణ, కొయ్యా కేశవ్, ఎడ్ల సూరిబాబు పాల్గొన్నారు.

పొంచి ఉన్న ప్రమాదం..!

ప్రజాశక్తి - జగ్గంపేట

స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఆవరణలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను మొక్కలు, లతలు చుట్టు ముట్టాయి. నిత్యం వందల సంఖ్యలో ప్రజలు కార్యాలయానికి వస్తుంటారు. ఇటీవల కురిసిన వర్షానికి వర్షం నీరు ట్రాన్స్‌ఫార్మర్ పక్కనే నిల్వ ఉన్నాయి. దీంతో కార్యాలయానికి వచ్చే ప్రజలు భయాందోళనకు గురౌతున్నారు. ప్రభుత్వ కార్యాలయాల వద్దే పరిస్థితి ఇలావుంటే, మిగిలిన ప్రాంతాల్లో పరిస్థితి ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. సంబంధిత విద్యుత్ శాఖ అధికారులకు తెలియచేసిన ఫలితం ఉండటం లేదని పలువరు బాహుటంగానే విమర్శస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి ట్రాన్స్‌ఫార్మర్‌ను చుట్టిముట్టిన మొక్కలు, లతలను తొలగించడం ద్వారా పొంచివున్న ప్రమాదాన్ని నివారించాలని స్థానికులు కోరుతున్నారు.



ట్రాన్స్‌ఫార్మర్‌ను అల్లుకుపోయిన లతలు

ప్రజావసరాలకు అనుగుణంగా సేవలు



పంచాయతీ సిబ్బంది సమావేశంలో మాట్లాడుతున్న జ్యోతుల నవీన్

ప్రజాశక్తి - జగ్గంపేట

ప్రజా అవసరాలకు అనుగుణంగా ఉద్యోగుల, కార్మికులు సేవలం దించాలని టిడిపి జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్‌కుమార్ సూచిం చారు. శుక్రవారం జగ్గం పేట పంచాయతీ పరిధి లోని 4 సచివాలయాలకు చెందిన సిబ్బంది, పారిశు ధ్య కార్మికులతో ఆయన సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో పారిశుధ్యం, మంచినీటి సరఫరా, వీది . లైట్లు, ఇతర సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేలా కృషి చేయాలని సూచించారు. ఈ కార్య క్రమంలో టిడిపి నాయకులు ఎస్‌వి ఎస్.అప్పలరాజు, మారిశెట్టి భద్రం, జీను మణిబాబు, దేవరపల్లి మూర్తి, బచ్చల సుధీర్, హరగోపాల్, రాయి సాయి పాల్గొన్నారు.

హెచ్ఐవి పట్ల అవగాహన పెంచుకోవాలి

ప్రజాశక్తి - పెద్దాపురం

ప్రతి ఒక్కరూ హెచ్ఐవి పట్ల అవగాహనను పెంచుకోవాలని మహారాణి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి జ్యోతిర్మయి సూచించారు. శుక్రవారం స్థానిక మహారాణి కళాశాలలో వైజ్ సిబిఒ ఆధ్వర్యంలో అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు. వైజ్ పీడీ ఆర్.జయ మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచి హెచ్ఐవిపై అవగాహన పెంచుకోవాలన్నారు. ఈ సదస్సులో వైజ్ ప్రాజెక్టు మేనేజర్ శైలజ, ఐసిటిసి కౌన్సిలర్ బి.శ్రీనివాసరావు, సంపూర్ణానంద పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ప్రిన్సిపల్

యానాం వార్తలు

విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ

ప్రజాశక్తి - యానాం



విద్యార్థినితో మాట్లాడుతున్న ఎంఎల్‌ఎ

2023 - 24 విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థినీ, విద్యార్థులకు స్థానిక ఎంఎల్ ఎ గొల్లపల్లి శ్రీనివాస్‌అశోక్ శుక్రవారం ఉచిత సైకిల్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన విద్యా విధానం సిబిఎస్ సి సిలబస్‌పై అధ్యాపకులు పూర్తి అవగాహన చేసుకుని బోధించాలన్నారు. ప్రభుత్వం విద్యార్థులకు అనేక పథకాలు అమలు చేస్తుందని, వాటిని సద్వినియోగం చేసుకుని ఉన్నత విద్యను అభ్యసించాలన్నారు. ప్రతి ఒక్కరూ ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ పరిపాలనాధికారి ఆర్.మునిస్వామి, విద్యాశాఖ అధికారి పంపన లక్ష్మణప్రవీణ్, ఎడిపిసి కమిడి ప్రభాకర్, చింతా జోగి పాల్గొన్నారు.

నేడు కవిసంధ్య స్వర్ణోత్సవ సంచిక ఆవిష్కరణ సభ

ప్రజాశక్తి - యానాం

కవిసంధ్య సాహితీ సాంస్కృతిక సంస్థ యానాం ద్వారా డాక్టర్ శిఖామణి సంపాదకత్వంలో వెలువడుతున్న కవిసంధ్య ద్వైమాసిక కవిత్వ పత్రిక స్వర్ణోత్సవ సంచిక ఆవిష్కరణ సభ శనివారం హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో జరగనుంది. సభలో స్వర్ణోత్సవ సంచికను ఆంధ్రజ్యోతి సంపాదకులు డాక్టర్ కె.శ్రీనివాస్ ఆవిష్కరించనున్నట్లు కవిసంధ్య సంపాదకులు డాక్టర్ శిఖామణి తెలిపారు.

పేరుమార్పు

దార్లంక సత్యనారాయణ (కొత్తపేరు), s/o లేదాD/oలేదాW/o దార్లంక రామారావు గతంలో సత్యనారాయణ (పాతపేరు), నివాసి(చిరునామా)2-116 ఇప్పుడు నా పేరును సత్యనారాయణ (పాతపేరు) నుండి **దార్లంక సత్య నారా యణ** (కొత్తపేరు)గా మార్చారు, అందుకే ఇకపై నన్ను అన్ని ప్రయోజనాల కోసం **దార్లంక సత్యనారాయణ** (కొత్తపేరు) అని పిలవబడును.

సమతుల్య ఆహారంతో ఆరోగ్యం : సిడిపిఒ

ప్రజాశక్తి - సామర్లకోట

మనుషులు జీవించుటకు ఆహారం ఎంత అవసరమో ఆరోగ్యంగా ఉండాలంటే సమతుల్య ఆహారం, పౌష్టికాహారం అంతే అవసరమని సిడిపిఒ జి.ఉష అన్నారు. శుక్రవారం స్థానిక అయోధ్యరామపురం సెక్టార్ పరిధిలో పోషకాహార మాసోత్సవ కార్యక్రమాల్లో భాగంగా పోషకాహారంపై అవగాహనా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆరు నెలలు నిండిన పిల్లలకు అన్నప్రాసన చేసి వారికే అన్ని రకాల ఆహార పదార్థాలు తినిపించాలన్నారు. తల్లులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. పిల్లల తల్లులకు నిర్వహించిన క్విజ్ పోటీల్లో విజేతలకు బహుమతులు అందించారు. అనంతరం గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సెక్టర్ సూపర్‌వైజర్ సత్తార్ బిబి, అంగన్‌వాడీ కార్యకర్తలు డి.సత్యవేణి, పి.కనకదుర్గ, పి సత్యకుమారి, ఎ.అమలావతి, ఆయాలు పాల్గొన్నారు.

పర్యావరణ రక్షణ అందరి బాధ్యత

ప్రజాశక్తి - ఏలేశ్వరం

పర్యావరణాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పర్యావరణ పరిరక్షణ సంఘం అధ్యక్షుడు, ప్రముఖ వైద్యులు డాక్టర్ ఎస్.విజయబాబు అన్నారు. శుక్రవారం ఏలేశ్వరంలో పర్యావరణ పరిరక్షణపై ముద్రించిన కరపత్రాలను ఇంటింటికి తిరిగి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భావితరాల భవిష్యత్తుకు మొక్కల నాటాలని పిలుపునిచ్చారు. భవిష్యత్తులో గ్లోబల్ వార్మింగ్ వలన ఆక్సిజన్ కొనుక్కోవలసిన దుస్థితి రాకుండా పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలని ఆయన కోరారు. లయన్స్ క్లబ్ అధ్యక్షుడు అనుసూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్లాస్టిక్ కవర్లు నియంత్రించవలసిన బాధ్యత దుకాణదారులకు, ప్రజలకు ఉందన్నారు. పుట్టినరోజు, పెళ్లిరోజు ఇతర ముఖ్యమైన రోజులలో గుర్తుగా ఒక మొక్క నాటడం అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కోట శ్రీనివాస చక్రవర్తి, రౌతు సహదేవుడు, నారాయణరావు పాల్గొన్నారు.

గురుబ్రహ్మ అవార్డులకు నలుగురి ఎంపిక

ప్రజాశక్తి - కాజులూరు

గురుబ్రహ్మ అవార్డులకు మండలంలో నలుగురు ఉపాధ్యాయులను ఎంపిక చేశామని కాకినాడ చేయూత సంస్థ కార్యదర్శి ఎం.ఎ. అలీమ్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ రంగాలలో విశిష్ట సేవలు అందించిన 78 మంది ఉపాధ్యాయ, ఉపాధ్యా యేతర ప్రముఖులను గుర్తించి శనివారం కాకినాడ సూర్య కళా మందిరంలో అవార్డులు ఇవ్వడం జరుగుతుందన్నారు. కాజులూరు మండలం నుంచి ప్రధానోపాధ్యాయులు పంపన కృష్ణమూర్తి, హరినాథ్, సౌభాగ్యవతి, వ్యాయామ ఉపాధ్యా యులు సునీల్ కుమార్‌లను ఎంపిక చేసినట్లు తెలిపారు. వారిని ఘనంగా సత్కరిస్తామని చెప్పారు.

IN THE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE AT KAKINADA
H.M.OP.No.222/2023

Between:
Penkey Durga Vara Prasad
...Petitioner
and
Penkey Jyothirmayi ...Respondent
To.
Penkey Jyothirmayi,W/o.Penkey Durga Vara Prasad, aged 23years, House wife R/o.Near Grampanchayati,C/o.Veesam Surya Prakash Venkatapuram,Sankavaram Mandal.Kakinada Dist.

పై నెంబరు పిటీషన్‌లో పిటీషనరు విడాకులు కొరకు రెస్పాండెంటు అయిన మీపై పిటీషన్ దాఖలు చేసినారు. రెస్పాండెంటు అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపినను మీరు తీసుకొనక కాలయాపనచేయుచున్నారు. కావునా శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం ది. **20-09-2024** తేదికి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం గం॥**10.30** ని॥లకు స్వయంగా గాని మీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టువారి ఎదుట హాజరు అయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలెను, లేని ఎడల పై పిటీషను మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
యనమల రామం
D.V.S.శ్రీలక్ష్మీ అడ్వకేట్స్ ,
కాకినాడ సెల్:9848442583

'శ్రీ చైతన్య'లో ఘనంగా క్రీడోత్సవాలు

ప్రజాశక్తి-రావులపాలెం

జాతీయ క్రీడాకారుడు ధ్యాన్‌చంద్ జయంతి సందర్భంగా శ్రీ చైతన్య స్కూల్లో క్రీడోత్సవాలు ఘనంగా శుక్రవారం నిర్వహించారు. రావులపాలెం శ్రీ చైతన్య పాఠశాలలో జరిగిన క్రీడోత్సవాల్లో ఆర్ ఐయమ్ వియల్.నరేష్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు క్రీడలలో ఉత్సాహంగా పాల్గొన్నాలని సూచించారు .అలాగే ప్రిన్సిపల్ జగదీష్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటుగా క్రీడలలో ఆసక్తి చూపాలన్నారు.కార్యక్రమంలో అకడమిక్ డీన్ కె.ప్రసాద్, టెన్త్ ఇంఛార్జి సతీష్, సి బ్యాచ్ ఇంఛార్జి వైఎస్ఎన్.మూర్తి, ప్రయిమరీ ఇంఛార్జి రాజేశ్వరి, ఎఒ రాజు, స్మార్ట్ లివింగ్ ప్రొగ్రాం ఇంఛార్జి యన్.భాను, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

నేడు జాతీయ లోక్ అదాలత్

ప్రజాశక్తి-అమలాపురం

జాతీయ న్యాయసేవాధికార సంస్థ మరియు ఎపి రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశానుసారం ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో అన్ని కోర్టుల యందు 14వ తేదీ (రెండవ శనివారం) జాతీయ లోక్ అదాలత్ నిర్వహించబడుననీ జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఛైర్మన్ శ్రీమతి గంధం సునీత శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. 1. రాజమహేంద్రవరం 2. అమలాపురం 3. కాకినాడ 4. పెద్దాపురం 5. పిఠాపురం 6. రామచంద్రపురం 7. రాజోలు 8. ఆలమూరు 9. తుని 10. ముమ్మిడివరం 11. కొత్తపేట 12. ప్రత్తిపాడు 13. అనపర్తి 14. రంపచోడవరం 15. అడ్డతీగల ఈ జాతీయ లోక్ అదాలత్ నందు, కోర్టుల్లో పెండింగ్ లో ఉన్న సివిల్ తగాదాలు, యాక్సిడెంట్ కేసులు, బ్యాంకు కేసులు రాజీపడ్డదగ్గ క్రిమినల్ కేసులు మరియు ప్రీ-లిటిగేషన్ కేసులు రాజీమార్గం ద్వారా పరిష్కరింబడతాయన్నారు. కక్షిదారులందరు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలన్నారు.

ఛాంపియన్‌షిప్ ట్రోఫీల ఆవిష్కరణ

ప్రజాశక్తి-అమలాపురం

అమలాపురంలో ఆఫీసర్స్ రిక్రియేషన్ క్లబ్ నందు ఈ నెల 14,15 తేదీల్లో నందిపు వెంకటేశ్వరరావు సౌజన్యంతో నిర్వహించే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పవర్ లిఫ్టింగ్ పోటీలకు సంబంధించిన ఛాంపియన్ ట్రోఫీల ఆవిష్కరణ కార్యక్రమం శుక్రవారం హెల్త్ అండ్ ఫిట్నెస్ జిమ్ నందు జరిగింది. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో అధ్యక్షులు ఎనుముల కష్ట పద్మరాజు, సెక్రటరీ వంటేద్దు వెంకన్న నాయుడు, ఉపాధ్యక్షులు గారపాటి చంద్రశేఖర్, అసోసియేషన్ మెంబర్స్ ముత్తబత్తుల వెంకటరమణ, పొనకల దుర్గాప్రసాద్, చిక్కం రాజబాబు పాల్గొన్నారని కోచ్ కంకిపాడు వెంకటేశ్వరరావు తెలిపారు.

బిసిల బలోపేతానికి కృషి : మంత్రి సుభాష్

ప్రజాశక్తి-రామచంద్రపురం

బిసిల బలోపేతానికి కృషి చేస్తానని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంసెట్టి సుభాష్ వ్యాఖ్యానించారు. పట్టణంలో శుక్రవారం నిర్వహించిన శెట్టి బలిజ సంఘం ఆత్మీయ సమావేశం లో మంత్రి పాల్గొని ప్రసంగించారు. నా విజయానికి కారకులైన శెట్టిబలిజ ల ఆర్థిక ఎదుగుదలకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.నియోజక వర్గంలో బి సి ల విద్యార్థుల విద్య,ఉద్యోగం, ఆరోగ్య విషయాలలో పూర్తిగా సహకారం అందజేస్తానని తెలిపారు. ఇక్కడ ముందు మంత్రిగా పనిచేసిన వేణు కులాన్ని అడ్డం పెట్టుకుని పూర్తి అవినీతి మయం చేశారని, దేవాలయాన్ని అవినీతి గా వాడుకున్నారని ఆరోపించారు. శెట్టిబలిజ సంఘం నాయకులు కొందరు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారనీ, తాను తాటాకు చప్పుళ్లకు భయ పడనని అన్నారు. త్వరలో గ్రామాలలో పర్యటిస్తానని తెలియ చేశారు. కార్య క్రమంలో నియోజక వర్గ నాయకులు పాల్గొన్నారు.

రోడ్డు పనులకు శంకుస్థాపన

జగన్నాయకుల పాలెం హౌసింగ్ కాలనీలో రూ 89 లక్షల రోడ్డు పనులకు మంత్రి వాసం శెట్టి సుభాష్ శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రోడ్లు లేక ప్రజలు అవస్థలు పడుతున్నారని, దీనికి ఎన్‌ఆర్‌జిఎస్ పథకం కింద నిధులు మంజూరు చేసి రోడ్డు పనులు పూర్తి చేస్తామని వివరించారు.

ఉపాధి సామాజిక తనిఖీల పరిశీలన

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

గ్రామాల్లో జరిగిన ఉపాధి పనులపై జరుగుతున్న సామాజిక తనిఖీలను శుక్రవారం సామాజిక తనిఖీ ఎస్ఆర్ పి,బి.దాసు పరిశీలించారు. సరిపల్లి లో జరుగుతున్న సామాజిక తనిఖీ గ్రామ సభను పరిశీలించిన ఆయన పలు సూచనలు సలహాలు ఇచ్చారు. గ్రామాల్లో 2023-24 సంబంధించి చేపట్టిన ఉపాధి పనుల తనిఖీలు సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు.ఈనెల 20 వరకు గ్రామాల్లో సామాజిక తనిఖీలు పూర్తిస్థాయిలో చేపట్టి అనంతరం మండల స్థాయిలో మండలంలోని 17 గ్రామాల్లో జరిగిన ఉపాధి పనుల పై మండల స్థాయి సామాజిక తనిఖీ బహిరంగ సభ నిర్వహిస్తామన్నారు.ఆయన వెంట ఉపాధి ఎపిఒ, వి.రాజామణి ఉన్నారు.

IN THE COURT OF THE I ADDITIONAL SENIOR CIVIL JUDGE: KAKINADA
DEBTOR I.P.No.19 of 2024

Between:
GadepalliSrikrishna Chaitanya ...Petitioner
AND
Patamsetti Rambabu Shiva & others ...Respondents

To:
1. Patamsetti Rambabu Shiva,S/o.not known aged 50 yrs., D.No25-4-21, 1st Floor, Near Vinayaka Temple Kommireddy Vari street, Near TTD Kalyana Mandapam,Balaji cherevu, Kakinada,Kakinada Dist.
2. Dangeti Monohar, S/o.not known aged 51 yrs, D.No.10-1-87, Old Post office, Rayavaram Road, Gollaprolu-533445 Kakinada Dist.
3. Pulapakura Mahesh, President of Penuguduru, Near Sri Ramalingeswara rice mill, Penuguduru, Kakinada, Kakinad District-533016
4. Devarapalli RKRao, S/o.not known D.No.2-17-26, Near D-Mart, Kakinada-Kakinada Dist. 533001
5. Suravarapu Hymavathi,W/o.not known D.No.3-17d-41, Sarpavaram,Kakinada-Kakinad District 533003.

పై నెంబర్ పిటీషన్‌లో పిటీషినర్ తనను ఇన్స్‌ల్వెంట్‌గా డిక్లేర్ చేయమని కోరుచు పై కోర్టు వారి ఎదుట పిటీషన్ దాఖలు చేసుయున్నారు. కావున సదరు పిటీషన్ లో చూపించిన రెస్పాండెంట్స్ మరియు ఇతర బాకీదారులు ఎవరైనా ఉన్నచో పై శ్రీ కోర్టు వారి ఎదుల **16-10-2024వ తేదీన ఉదయం 10.30కు** స్వయంగా గాని మీ వకీల్ గారి ద్వారా గాని హాజరై ఏమైనా ఆక్షేపణలు ఉన్నచో తెలియపరుచుకొనవలెను.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
షేక్ ప్రేమ్ నజీర్, న్యాయవాది
కాకినాడ, సెల్: 8096301826

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్), ఏలూరు
O.S. No. 482/2012

Between:
కందిమల్ల రుక్మందర -వాది
మరియు
బలుసు సరోజిని @ బాపాయమ్మ (డైడ్), వగైరా -ప్రతివాది

To:
D-3: శ్రీమతి బలుసు సూర్యకుమారి, W/o. లేటు రాజేంద్రప్రసాద్, C/o. బలుసు శ్రీనాథ్, డో.నెం. 79-7/1, శ్రీ లెదర్ వేర్‌షాపు, సోమాలమ్మ గుడి వీధి, శ్యామల నగర్, ఆర్‌టిసి కాంప్లెక్స్ వద్ద, రాజమహేంద్రవరం, తూర్పుగోదావరి జిల్లా.

D-4: శ్రీ బలుసు శ్రీనాథ్, S/o. లేటు రాజేంద్రప్రసాద్, డో.నెం. 79-7/1, శ్రీ లెదర్ వేర్‌షాపు, సోమాలమ్మ గుడి వీధి, శ్యామల నగర్, ఆర్‌టిసి కాంప్లెక్స్ వద్ద, రాజమహేంద్రవరం, తూర్పుగోదావరి జిల్లా.

D-5: శ్రీ బలుసు తేజా రాజేంద్రకుమార్, S/o. లేటు రాజేంద్రప్రసాద్, C/o. బలుసు శ్రీనాథ్, డో.నెం. 79-7/1, శ్రీ లెదర్ వేర్‌షాపు, సోమాలమ్మ గుడి వీధి, శ్యామల నగర్, ఆర్‌టిసి కాంప్లెక్స్ వద్ద, రాజమహేంద్రవరం, తూర్పుగోదావరి జిల్లా.

పైన తెలిపిన దావా ప్రతివాదులు D3, D4 మరియు D5 యొక్క హాజరు నిమిత్తం వాయిదా ది. 23-09-2024 అయి వున్నది. కావున పైన తెలిపిన ప్రతివాదులు అనగా D3, D4 మరియు D5 లు వాయిదారోజు **ది. 23-9-2024 ఉదయం 10.30 గంటలకు** కోర్టు వారి ఎదుట ప్రత్యక్షంగా గాని లేదా ప్లీడరు ద్వారా గాని హాజరు కావలెను. లేనిచో వారి పరోక్షంలో దావా తీర్మానించబడును.

B.GOURI SANKAR, Advocate
Eluru, Cell: 7416236226

పాఠశాలలకు వాటర్ ఫిల్టర్ల బహూకరణ

ప్రజాశక్తి-ముమ్మిడివరం

విద్యార్థులకు సురక్షితమైన తాగునీరు అందించేందుకు అనాతవరం గ్రామంలోని ఆరు మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాలకు ఆ గ్రామ సర్పంచి మిమ్మితి చిరంజీవి ఆరు వాటర్ ఫిల్టర్ లను శుక్రవారం బహుకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్యాన్ని దష్టిలో పెట్టుకుని సురక్షితమైన మంచినీరు అందించాలని సంకల్పంతో సొంత సొమ్ములతో ఈ వాటర్ ఫిల్టర్ లను అందించారు. మహిపాల్ చెరువు ఎంపిపి పాఠశాల, మునుకోటివారిపాలెంలోని ఎంపిపి పాఠశాల, అనాతవరం బ్రాహ్మణ వీధిలోని మెయిన్ ఎంపిపి పాఠశాల, అబ్బరపు వారి పేటలోని ఎంపిపి పాఠశాల, మట్టపర్తి వారి పాలెం ఎంపిపి పాఠశాల, టి.సావరం ఎంపిపి పాఠశాలలకు వాటర్ ఫిల్టర్ లను అందజేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ పేరిచర్ల సురేష్ రాజు, కురసాల శివ బాబు, కర్రీ నాగ మల్లేశ్వరి, మొరం భవాని, సలాది అర్జున్ రావు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి అథ్లెటిక్స్‌కు బాలికల ఎంపిక

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు భీమనపల్లి శ్రీ శిరంగు రంగనాయకమ్మ జెడ్పి ఉన్నత పాఠశాలకు చెందిన బాలికలు ఎంపికయ్యారు. వీరు గుంటూరు నాగార్జున యూనివర్సిటీలో జరిగే సౌత్ జోన్ పోటీల్లో పాల్గొంటారని పాఠశాల ఇన్ ఛార్జ్ ఆరవ నాయుడు తెలిపారు. ఎంపికైన బాలికలను శుక్రవారం పిఎంసి ఛైర్మన్ గుర్లింక చిన్న, తదితరుల అభినందించారు.

నులి పురుగుల నిర్మూలన మందుల పంపిణీ

ప్రజాశక్తి-అంబాజీపేట

నులుపురుగుల నిర్మూలన కార్యక్రమం ఈనెల 19 నుండి అన్ని గ్రామాల్లో పంపిణీ చేసేందుకు అవసరమైన మందులను శుక్రవారం ఎంపిపి దొమ్మేటి వెంకటేశ్వరరావు, ఎంపిడిఒ జివి.సరోవర రావు శుక్రవారం అంబాజీపేట, ముక్కామల వైద్య సిబ్బందికి అందజేశారు. కార్యక్రమంలో వైద్యాధికారులు ఎంఇఒలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చెడిం తాలింఖానా ఉత్సవాలు ప్రారంభం

ప్రజాశక్తి-అమలాపురం

స్థానిక మహిపాల వీధిలో చెడిం తాలింఖానా ఆద్యుడు అబ్బిరెడ్డి రామదాసు విగ్రహం వద్ద జరిగిన బేతాళ పూజ (ఆయుధపూజ)తో 169వ వార్షికోత్సవ దసరా ఉత్సవాలకు నాంది పలికారు. అబ్బిరెడ్డి వంశస్థులు పూజా కార్యక్రమాలు నిర్వహించి ఉత్సవాలను శుక్రవారం ప్రారంభిం చారు.

In the Court of the I Addl. Dist. Judge, Rajahmundry
M.V.O.P. No. 226/2023

Between:
Kambam Venkata Subba Reddy ...Petitioner
AND
1. Ramavarapu Nageswara Rao & another ...Respondents

R-1: Ramavarapu Nageswara Rao, S/o. Satyanarayana, D.No. 466/B, Railway Quarters, ILTD Gate, Rajahmundry.

పై నెంబరులో పిటిషనర్, రెస్పాండెంట్-1 అయిన మీకు కోర్టు ద్వారాను, రిజిష్టర్ పోస్టు ద్వారాను పై పిటిషన్‌లో సమన్లు పంపినప్పటికిని, పై నెంబరు పిటిషన్‌లో పరిహారములు మీకు తెలిసి సమన్లు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున సాధారణ పద్ధతిలో అమలు జరుగుట సాధ్యము గాక, ఈ ప్రకటన ద్వారా వాయిదా ది. 23-9-2024కు వాయిదా అయి ఉన్నది అని తెలియచేయడమైనది. కావున వాయిదా తేది ఉదయం గం॥ 10.30 ని॥లకు పై కోర్టులో స్వయముగా గాని, వకీలు ద్వారా గాని హాజరు అయి ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమందు తీర్మానించబడును.

G.SRINIVASULU REDDY & ASSOCIATES
Advocates, Rajahmundry

IN THE COURT OF THE I st ADDITIONAL SENIOR CIVIL JUDGE AT KAKINADA
I.P.No.2 / 2023

Between:
Ginjala Veera Venkata Satyanarayana ...Petitioner
and
Muchupalli Gantayya and Others's ...Respondents

To Respondents
R 21. Bandam LavaKusa s/o.Not known aged 40 years, Cultivation, Krishna Temple Street Neeladri Rao Peta Gandepalli Mandal, Kakinada Dist
R45. Ramesetti Nageswara Rao s/o. Bhadrarao, aged 35years Tapimestry, Neeladrirao peta (Pushkara Kaluva Opp Colony) Gandepalli Mandal, Kakinada Dist
R48. Neelapu Govinda Reddy s/o Pentayya Reddy, aged 40years Business (Iron shop) talluru, Neeladrirao peta, Gandepalli Mandal, Kakinada Dist.

పై నెంబరు పిటీషన్‌లో 21,45, మరియు 48వ రెస్పాండెంట్సు అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారు మీ హాజరు నిమిత్తం ది.**18-09-2024** తేదికి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం గం**10.30** ని॥లకు స్వయంగా గాని మీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని ఎడల పై పిటీషన్ మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
యనమల రామం
D.V.S.శ్రీలక్ష్మి అడ్వకేట్స్ ,
కాకినాడ సెల్:9848442583

INTHE COURT OF THE PRINCIPAL CIVIL JUDGE (SENIOR DIVISION)KOVVUR
E.A.31 / 2019
E.P.173 / 2000
O.S.47 / 1987

Between:
Sri Guda Surya Prasad,S/o.Vigneswara Rao, Male ,59years,Patimida, R/o.Nidadavole, NDD JCJC
...Petitioner/Auction Purchaser
Vs.
1. The State Bank of India,Nidadavole Branch, rep,by its Branch Manager ...Respondent/DHR
2. M/s. Bhaskar Enterprises, Nidadavole Represented by its Managing Partner P.Sri Alluri Satyanarayana.
3. Sir Alluri Satyanarayana (died)
4. Sri Mullapudi Bhaskara Rao
5. Sri Alluri Krishna Murthy (died)
6. Sri Kakarla Satyanarayana Murthy (died)
7. Sri Alluri Sesha Rao
8. Sri Alluri Sudhakar(died)
9. Smt.Kakarla Satyavathi
10. Sri Kakarla Venkata Satyanarayana Murthy
11. Sri Kakarla Srirama Venkata Subba Rao (died)
12. Sri Kakarla Srirama Suryachndra Rao
13. Smt Alluri Chittemma
14. Alluri Sudharani
15. Alluri Vyshali
(Respondents/JDR's R16 to R22)
To
16. Smt.Alluri Lakshmi, W/o.Late Krishna Murthy, Female, 52years, Gandhi Nagar,NIDADAVOLE,Nidadavole Mandal E.G.Dist, NDD JCJC limits,
17. Smt,Alluri Srinu,S/o.late Krishna Murthy, Male, 32years, Employee, Gandhi Nagar, NIDADAVOLE, Nidadavole Mandal, E.G.Dist, NDD JCJC limits.
18. Alluri Mani,D/o.late Krishna Murthy, Female, 30years,Gandhi Nagar, NIDADAVOLE,Nidadavolu Mandal, E.G.Dist.,NDDJCJC limits
19. Alluri Rani, D/o.late Krishna Murthy, Female, 28years, Gandhi Nagar, NIDADAVOLE, Nidadavolu Mandal, E.G.Dist.,NDD JCJClimits.
(Respondents/Proposed LRs of Decased 11th Respondent)
20. Smt.Kakarla Jhansi Rani, W/o.late Srirama Venkata Subba Rao,Hindu, female,50 yeasrs,House Wife, PURUSHOTHAPALLI, Nidadavolu Mandal, E.G.Dist, NDD JCJC limits.
21. Sri Kakarla Trimurthulu, S/o. late Srirama Venkata Subba Rao, Hindu, Male, 30 years, Cultivation, PURUSHOTHAPALLI, Nidadavolu Mandal, E.G.Dst.Hindu,Male,30 years.
22. Sr Kakarla Vinay, S/o.late Srirama Venkat Subba Rao, Hindu,male,30 years, Business, PURUSHOTHAPALI, Nidadavolu Mandal, E.G.Dist, NDD JCJC limits.
2 to 22 ...Respondents/JDRs

పై కోర్టులో పిటీషనరు / Auction Purchaser దాఖలు చేసిన ఆస్తి అప్పగింత పిటీషను E.A 31/2019 నందు రెస్పాండెంట్లు అయిన R.16 to R.22 మీకు పలుమార్లు కోర్టు ద్వారాను మరియు Post ద్వారాను Noticeలు పంపించినప్పటికి సదరు నోటీసులు అందుకొనకుండా మీరు బుద్ధిపూర్వకంగా ఉపేక్షించుచున్నందున పై కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం పేపరు ప్రకటన ద్వారా U/O R21 Rule 95 CPC నోటీసులు మీకు అమలు పరుచుట కొరకు ఈ ప్రకటన ఇవ్వడమైనది. దీనిపై మీ యొక్క అభ్యంతరములను ది. **01-10-2024** వ తేది ఉ.10.30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట హాజరు అయి తెలియపరచుకొనవలెను. లేనియెడల సదరు పిటీషను మీ పరోక్షమున తీర్మానించబడును.

వాయిదా తేది.01-10-2024

N.V.Subba Rao
Advocate, Kovvur,
9440330449